ఆశీర్వదించండి.. రుణం తీర్చుకుంటా

- మీ చల్లని దీవెనలే శ్రీరామరక్ష
- సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి
- సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్


బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదిస్తున్న బ్రాహ్మణ సంఘం పెద్దలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్నివర్గాల ప్రజలకు సేవకుడిగా పనిచేస్తూ రుణం తీర్చుకుంటానని బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో ఆదివారం ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం, సమన్యాయం, స్థిరమైన పాలన, అవినీతి రహిత పాలన అందుతుందన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడినా తాను ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి ఎంతో కృషి చేశానని తెలిపారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. రైతుబంధు, రైతుబీమా, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, బీసీ బంధు, రైతు రుణమాఫీ, దళిత బంధు, తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచారని వివరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను మళ్లీ గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీల హామీలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీలు బూటకమన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకు వచ్చే నాయకులు కావాలో.. నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకులు కావాలో తేల్చుకోవాలో సూచించారు. ఈనెల 30న నిర్వహించే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరిఫోద్దీన్, నాగేష్, రవితేజ, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి

సంగారెడ్డి: అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. తారా కళాశాల గ్రౌండ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సంగారెడ్డిని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పట్నం మాణిక్యం, మాజీ టీఎన్జీవో అధ్యక్షుడు రాజేందర్, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్, నాయకులు నగేష్, డాక్టర్ శ్రీహరి, విజేందర్‌రెడ్డి, నక్క నాగరాజ్‌గౌడ్, మనోహర్‌గౌడ్ పాల్గొన్నారు.

తండ్రి తరఫున కూతురు ప్రచారం..

సంగారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం ఆయన కూతురు నెల్లి స్రవంతి మండల పరిధిలోని అంకేనపల్లి, ఎల్లారం తదితర గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. అభివృద్ధిని కాంక్షించే చింతా ప్రభాకర్‌కు మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చింతా ప్రభాకర్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు


మద్దికుంట ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్


సంగారెడ్డి: మాట్లాడుతున్నచింతా ప్రభాకర్

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, అవి ఇలాగే కొనసాగాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ కోరారు. మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో సంగారెడ్డి తాలుకా బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో ఆదివారం కార్తీక వన భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో వన భోజనాలు నిర్వహించడం శుభ సూచకమన్నారు. కార్తీక దామోదరుడి అనుగ్రహం నియోజకవర్గంలోని ప్రజలందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేయాలి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాలుకా బ్రాహ్మణ సంఘం పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం రావాలి


మాట్లాడుతున్న ప్రవేద్ ప్రతాప్‌సింగ్

నారాయణఖేడ్: రాష్ట్రాలతో పాటు కేంద్రంలో బహుజనుల రాజ్యాధికారం రావాల్సి ఉందని బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రవేద్ ప్రతాప్‌సింగ్ అన్నారు. ఖేడ్ బీఎంపీ అభ్యర్థి ప్రకాస్ రాథోడ్‌కు మద్దతుగా ఆదివారం నారాయణఖేడ్‌లో బహుజన్ రాజ్యాధికార్ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహుజనులను ప్రధాన పార్టీలు ఓటుబ్యాంకుగానే వినియోగించుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంచం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు రాందాస్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్, రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా జాతీయ కన్వీనర్ వామన్ మేశ్రామ్, బహుజన్ క్రాంతి మోర్చా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సామ్రాట్ అశోక్, నాయకులు ప్రభాకర్, ఫయిమొద్దీన్, సురేష్, వినయ్‌కిషోర్ పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జహీరాబాద్ టౌన్: పట్టణంలో సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం 74 రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ కలలు కన్న ప్రజాస్వామ్యం, అభివృద్ధి ఇంకా జరగలేదన్నారు. ఇంకా వివక్షత కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు చైతన్యమై వాటిని నివారించాలని కోరారు. కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సమతా సైనిక్‌దళ్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

మనూరు(నారాయణఖేడ్): కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకరయ్యస్వామి, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌షెట్కార్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మనూరు, దోసపల్లి, అతిమ్యాల్, ఎల్గొయి, తోర్నాల్ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్, డిగంబర్‌రెడ్డి, న్యాయవాది సంగన్న, బ్రహ్మానందారెడ్డి, సాయిలు, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

80 కాటన్ల బీర్ బాటిళ్లు పట్టివేత

పటాన్‌చెరు టౌన్: డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న 80 కాటన్ల బీర్ బాటిళ్లను శనివారం రాత్రి బీడీఎల్ పోలీసులు పట్టుకున్నారు. బీడీఎల్ సీఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన సందీప్ బొల్లారం పరిసర ప్రాంతాల వైన్ షాపులో మద్యం కొనుగోలు చేశాడు. డీసీఎంలో నందిగామ గ్రామానికి తీసుకొస్తున్నాడని విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించి 80 కాటన్ల బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ రూ.1,56,000 ఉంటుందని, మద్యం, డీసీఎంను సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు. నిర్వాకుడు నాయికోటి సందీప్‌తోపాటు డీసీఎం డ్రైవర్ జనార్దన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీజేపీలో చేరికలు

జిన్నారం(పటాన్‌చెరు): బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు వినోద్‌రెడ్డి ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నందీశ్వర్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు కార్తిక పౌర్ణమి వేడుకలు

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన కేతకి సంగమేశ్వర ఆలయంలో నేడు కార్తిక పౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శశిధర్ అన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అన్నివర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడతాం


ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, నాయకులు

- ముదిరాజుల సంక్షేమానికి కృషి
- సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ ఆత్మగౌరవాన్ని కాపాడుతామని బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆదివారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ముదిరాజ్‌లను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకు అన్ని విధాలుగా అండగా ఉన్నారని తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో ముదిరాజ్‌లకు స్థలం కేటాయించి సామూహిక భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు సపాంన్‌దేవ్, ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్, నాయకులు గుండప్ప, నారాయణ, నర్సింహులు పాల్గొన్నారు.


పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

బీఆర్‌ఎస్‌లో చేరిక

జహీరాబాద్: మండల పరిధిలోని చిన్నహైదరాబాద్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు కండువాడు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాణిక్‌రావు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌పవార్, నాయకులు బిక్కునాయక్, సుక్కు, చిన్న, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జహీరాబాద్ రూపురేఖలు మారుస్తా

- కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం
- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- హామీల అమల్లో బీఆర్‌ఎస్ విఫలం
- కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్


దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్

జహీరాబాద్: ఎమ్మెల్యేగా గెలిపిస్తే జహీరాబాద్ రూపురేఖలు మారుస్తానని కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని రంజోల్, హోతి(బి), మధులై, జీడిగడ్డ, ఒంటిగగడ్డ తండాలతో పాటు ఆనెగుంట, శేఖాపూర్ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వాపోయారు. ఆచరణలో అమలుకాని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్‌కు రాబోయే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రంజోల్ గ్రామాన్ని జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేయడంతో అధికంగా ఇంటి పన్నులు వేస్తున్నారని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే మున్సిపాలిటీ నుంచి తప్పించి పంచాయతీగానే కొనసాగేవిధంగా చూస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉజ్వల్‌రెడ్డి, నాయకులు ఎంజి రాములు, నర్సింహారెడ్డి, నరేష్‌గౌడ్, భీమాశంకర్, శాంతకుమార్,శివకుమార్, రాములు, అక్బర్, జనార్ధన్, ఖలీల్‌ముల్లా, ఇమామ్‌పటేల్ పాల్గొన్నారు.


రంజోల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

బీఎస్పీ శ్రేణుల ప్రచారం

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ఆదివారం బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే మా మద్దతు

జోగిపేట(అందోల్): దళితుల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్‌కే తమ మద్దతు అని మాల సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. జోగిపేట బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. కన్వీనర్ నల్లాల కనకరాజు, వైస్‌చైర్మన్‌అనిల్, నాయకులు మాధవ, రామకష్ణ, నగేష్, సాయికృష్ణ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ గెలుపు ఖాయం'

కల్హేర్(నారాయణఖేడ్): తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌రావు చవాన్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మీర్ఖాన్‌పేట, మాసాన్‌పల్లిలో నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. నాయకులు బుర్గుల పోచయ్య, శంకర్‌గౌడ్, సంజీవరెడ్డి, వల్లురి గోపాల్, దేవాదాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం అడ్డగింపు

కల్హేర్(నారాయణఖేడ్): రోడ్డుపై అడ్డంగా ప్రచార వాహనం పెట్టారని కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి ప్రచారాన్ని బీఆర్‌ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. మండలంలోని కృష్ణాపూర్‌లో సంఘటన జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి మాట్లాడుతుండగా అడ్డుతగలడంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ వాతవరణం నెలకొంది. కంగ్టి సీఐ హన్మంత్, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం సంజీవరెడ్డి ప్రచారం కొనసాగించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్‌నగర్ కాలనీలోని గాయత్రీమాత ఆలయం సమీపంలో వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్, బీజేపీలు.. ఢిల్లీకి గులాంలు

- ప్రజలే బీఆర్‌ఎస్‌కు బాసులు
- నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి


అమీన్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, నాయకులు

పటాన్‌చెరు: కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీకి గులాంలైతే తెలంగాణ ప్రజలే బీఆర్‌ఎస్‌కు బాసులని ఆ పార్టీ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ఘనపూర్, నందిగామ, బానూరు గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60ఏళ్ల పాటు జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం పదేళ్లలోనే చేసి చూపించారన్నారు. బీఆర్‌ఎస్‌ను నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మశ్రీ, జెడ్పీటీసీ సుప్రజ, వైస్‌ఎంపీపీ స్వప్న, ఆ పార్టీ అధ్యక్షుడు పాండు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి..

బీఆర్‌ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు యువకులు మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహగౌడ్ ఆధ్వర్యంలో మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సీనియర్ నాయకులు సపానదేవ్, పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అధికారం కోసమే అసత్య ప్రచారం..

అధికారం కోసమే ప్రతిపక్షాలు బీఆర్‌ఎస్‌పై అసత్య ప్రచారం చేస్తున్నాయని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలోని 4, 8, 17వ వార్డులతో పాటు ఆయా కాలనీలలో ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు రాజేశ్వరి, నవనీతజగదీష్, కొల్లూరి చంద్రకళగోపాల్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, రామ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహాగౌడ్ ఆధ్వర్యంలో వందనపురి కాలనీ ఫేస్ 2 సొసైటీ సభ్యుల ఆహ్వానం మేరకు సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం..

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సరాయి చౌరస్తా బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాబుల్‌రెడ్డి, ముత్యాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రామచంద్రాపురం: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గూడెం యాదమ్మ


జిన్నారం: అన్నారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

అందరికీ అండగా ఉంటాం..

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి నియోజకవర్గంలోని ఇస్నాపూర్ తదితర ప్రాంతాల్లో స్థిరపడిన వారికి అండగా ఉంటామని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇస్నాపూర్ చౌరస్తాలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, వార్డుసభ్యులు నారాయణదాసు, గోపాల్, గోవర్ధన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, బండ రాజు, మాజీ వార్డుసభ్యుడు జనార్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి సతీమణి ఆధ్వర్యంలో..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ ఆధ్వర్యంలో రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ పుష్పనగేష్, నాయకులు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌లో చేరిక

జిన్నారం(పటాన్‌చెరు): మున్సిపల్ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, చంద్రారెడ్డి సమక్షంలో మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా యువసేన సభ్యుడు శంకర్ ఆధ్వర్యంలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు గులాబీ కండువాలు కప్పుకున్నారు కౌన్సిలర్ నిహారిక, నాయకులు నరేందర్, ధన్‌రాజ్, దిగంబర్, వర్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌కు రాష్ట్రం ఓటేస్తే అంధకారమవుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదలతో పాటు అన్నారం, బొంతపల్లి, దూమడుగు అన్నారం గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు షేక్‌హుస్సేన్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో జబర్దస్త్ టీం సందడి


పటాన్‌చెరు: జబర్దస్త్ టీంతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా జబర్దస్త్–టీంతో కలిసి కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ బండ్లగూడలో జబర్దస్త్ ఫేమ్ వినోదిని, గడ్డం నవీన్, బాబీ, చిట్టిబాబు, నరేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ షో నటులు రావడంతో కాలనీవాసులు వారిని చూసేందుకు ఆసక్తి చూపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, బండ్లగూడ టౌన్ అధ్యక్షుడు గోపాల్, మాజీ వార్డుమెంబర్లు, కృష్ణయాదవ్, విజిలెన్స్ కమిటీ మెంబర్ శేఖర్, భారత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.